


మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 7.12.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16 Pages: 16 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 162 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline





పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



# తెలంగాణ తల్లా? కాంగ్రెస్ తల్లా?

## రూపు మార్చడమా? రూపు మాపడమా?

- మూర్తీభవించిన ఉద్యమస్ఫూర్తి..తెలంగాణ తల్లి
- 2006లోనే రూపునిచ్చి ఊరూరా విగ్రహాలు
- 18 ఏండ్ల తర్వాత కాంగ్రెస్ సర్కార్ మార్పులు
- దేవతారూపం మార్పుపై కవిగాయకుల ఆగ్రహం
- బతుకమ్మ, కిరీటం తొలగింపుపై అభ్యంతరాలు
- 'హస్తం'ముద్రతో ఏర్పాటుపై అనుమానాలెన్నో!

హైదరాబాద్, డిసెంబర్ 6 (నమస్తే తెలంగాణ): నాడు తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున రగులుతున్న వేళ.. ప్రజల్లో ఉద్యమస్ఫూర్తిని రగిలిచేందుకు 2006లో వెలిసింది తెలంగాణ తల్లి విగ్రహం. ఆ విగ్రహంలో తెలంగాణ భౌగోళిక, చారిత్రక, సాంస్కృతిక వారసత్వం కలగలిసి ఉన్నాయి. తెలంగాణ మూలాలూ ఉన్నాయి. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా పూలనే ఆరాధించే బతుకమ్మ పండుగ తెలంగాణకు ప్రత్యేకం. ఆ పండుగను ప్రతిఫలించేలా బతుకమ్మను ఎత్తుకున్న మాతృమూర్తిలా తెలంగాణ తల్లి రూపం ఈ ప్రాంత అస్తిత్వానికి ప్రతీకగా నిలుస్తున్నది. 18 ఏండ్లుగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ఆరాధించిన తల్లిగా స్థిరపడింది. అలాంటిది ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అసలు తెలంగాణ తల్లి రూపాన్నే మార్చడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల్లో ఆగ్రహజ్వాలలు రగులుతున్నాయి. తెలంగాణ తల్లి విగ్రహంలో బతుకమ్మను తొలగించి కాంగ్రెస్ చెయ్యి గుర్తును ప్రచారం చేసే తల్లిలా, కాంగ్రెస్ ప్రచారాస్త్రం అభయహస్తంలా ఉండేలా రూపుమార్చారని భగ్గుమంటున్నారు. చెయ్యి గుర్తుకోసం పెట్టిన తల్లి ప్రతిమ అని, పాలనలో › 7వ పేజీలో

### ఏ విగ్రహం ఏర్పాటు చేస్తున్నరు?

- భరతమాత రూపాన్ని మోదీ మార్చిండా?
- తెలుగుతల్లి, కన్నడతల్లి విగ్రహాల స్వరూపాన్ని మేమేమైనా మార్చినమా?
- రేవంత్‌రెడ్డీ.. ఎందుకింత కుటిల నీతి?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్

# యాదాద్రి విద్యుత్తేజం
# కల సాకారం


## కేసీఆర్ కృషి ఫలితం.. థర్మల్ పవర్ ప్లాంట్ సిద్ధం



- తెలంగాణకు కొత్త వెలుగు
- రాష్ట్ర అవసరాల దృష్ట్యా 4వేల మెగావాట్ల విద్యుత్తు ప్లాంట్‌కు రూపకల్పన
- బీఆర్ఎస్ హయాంలోనే 90శాతం పనులు పూర్తి
- నేడు యూనిట్-2ను ప్రారంభించనున్న సీఎం

కేసీఆర్ దూరదృష్టి ఈ నేలపై చీకట్లను పారదోలింది. ముఖ్యమంత్రిగా ఆయన చేసిన కృషి తెలంగాణ కరెంటు కష్టాలను దూరం చేసింది. ఆయన దార్శనికత విద్యుత్తు సర్‌ప్లస్ స్టేట్‌గా మార్చింది. ఆ వరుసలోనిదే యాదాద్రి పవర్ ప్లాంట్. బీఆర్ఎస్ హయాంలోనే 90శాతం పనులు పూర్తిచేసుకున్న వైటీపీఎస్ ఇప్పుడు ప్రారంభానికి సిద్ధమైంది. గత సర్కారు కరెంటు నిర్ణయాలపై అనుమానంతో, అక్కసుతో విచారణకు ఆదేశించిన రేవంత్ సర్కార్ నేడు ఆ ప్లాంట్‌ను ప్రారంభించనున్నది.

హైదరాబాద్, డిసెంబర్6 (నమస్తే తెలంగాణ): మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికతతో, రాష్ట్ర భవిష్యత్ విద్యుత్తు డిమాండ్లను తీర్చేందుకు రూపకల్పన చేసిన యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్ కలసాకారమవుతున్నది. ఈ ప్లాంట్ విద్యుత్తు వెలుగులీనేందుకు సిద్ధమైంది. ప్లాంట్‌లోని యూనిట్ 2ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం ప్రారంభించనున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం ఎదుర్కొన్న కరెంటు కష్టాలను రూపుమాపేందుకు స్వరాష్ట్రం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కేసీఆర్ వైటీపీఎస్ నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు 2015 జూన్ 8న కేసీఆర్ భూమిపూజ చేశారు. రూ.30 వేల కోట్లతో ఒక్కొక్కటి 800 మెగావాట్ల సామర్థ్యం గల › 11వ పేజీలో



అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ట్యాంక్‌బండ్ సమీపంలోని మహా విగ్రహం వద్ద ఎలాంటి ఏర్పాట్లు చేయకపోగా సందర్శకులెవరూ రాకుండా గేట్లకు తాళాలు వేసి, బలగాలను మోహరించిన ప్రభుత్వం

# దిగ్బంధంలో అంబేద్కర్

### వర్ధంతి నాడు రాజ్యాంగ నిర్మాతకు అవమానం

- మహా విగ్రహానికి పూలదండైనా వెయ్యకుండా వదిలేసిన సర్కారు
- పరిసరాల్లో పోలీసు మోహరింపు
- ఎవరూ వెళ్లకుండా గేట్లకు తాళం
- చుట్టూ చెత్తాచెదారాన్నీ తొలగించని కాంగ్రెస్ ప్రభుత్వం

# నివాళిపైనా నిర్బంధమా?



అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాజ్యాంగ నిర్మాతకు నివాళులర్పిస్తున్న కేటీఆర్

## కేసీఆర్‌పై అక్కసుతోనే అంబేద్కర్‌కు అవమానం
## రేవంత్ కుసంస్కారంతోనే విగ్రహ దిగ్బంధం: కేటీఆర్

- నివాళులర్పించే తీరిక కూడా రేవంత్‌రెడ్డికి లేదా?
- ఏడాదైనా 'అంబేద్కర్ హస్తం' తెస్తలేరెందుకు?
- ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు ఎందుకు నిలిపివేశారు?
- ప్రశ్నించినవారిని అణచివేయడమే ప్రజాపాలనా?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపాటు

**బీఆర్ఎస్ నేతల గృహ నిర్బంధం**

నివాళులర్పించేందుకు వెళ్లకుండా నేతల అడ్డగింత › 2

హైదరాబాద్, డిసెంబర్ 6 (నమస్తేతెలంగాణ): రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని ప్రసాదించిన అంబేద్కర్‌ను నాటి నుంచి నేటి వరకు అవమానించింది కాంగ్రెస్ పార్టీయేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. కేసీఆర్‌పై అక్కసుతోనే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హైదరాబాద్‌లోని మహానుభావుడి 125 అడుగుల విగ్రహాన్ని నిర్లక్ష్యం చేస్తున్నదని, వర్ధంతి నాడు దండ వేయడం కాదు కదా..? కనీసం శుభ్రం కూడా చేయకుండా వదిలేసి కుసంస్కారాన్ని చాటుకున్నదని నిప్పులు చెరిగారు. బోధించు, సమీకరించు, పోరాడు › 2వ పేజీలో

# నమ్మి వచ్చినం..
# నట్టేట ముంచొద్దు

### గోడ దూకిన ఎమ్మెల్యేల గోడు

'మేం మిమ్మల్ని నమ్ముకుని కాంగ్రెస్‌లో చేరినం. ప్రజల్లో వ్యతిరేకత ఉన్నా మీకోసం పార్టీ మారినం. ఇప్పుడు ఉప ఎన్నికలంటే మా వల్ల కాదు. ఇప్పుడు రాజీనామా చేస్తే గెలిచే పరిస్థితి లేదు. క్షేత్రస్థాయిలోని వ్యతిరేకతను గ్రహించకుండా ఏడాది పాలనకు రెఫరెండంగా ఎన్నికలకు పోవడమంటే మా గొంతు కోయడమే!'.. ఇదీ కాంగ్రెస్ ముఖ్యనేతతో పార్టీ ఫిరాయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వెల్లబోసుకున్న గోడు. ఇప్పటికే తమకు అధికార పార్టీలో తగిన ప్రాధాన్యత దక్కలేదన్న అసంతృప్తితో ఉన్నవారు ఉప ఎన్నికలు కూడా జరిగితే తమ ఎమ్మెల్యే పదవి కూడా ఊడుతుందన్న ఆందోళనలో ఉన్నారు. ఈ మేరకు ఉపఎన్నికలకు వెళ్లొద్దంటూ వారంతా ముఖ్యనేతకు మొరపెట్టుకున్నట్టు సమాచారం.



- రాజీనామా చేయలేం.. ఉప ఎన్నికలు వద్దు
- ఎన్నికలకు పోవడమంటే మా గొంతు కోయడమే
- ముఖ్యనేతకు ఫిరాయింపు ఎమ్మెల్యేల స్పష్టీకరణ
- ఉప ఎన్నికలకు పోతే కాంగ్రెస్‌కు భంగపాటే..!
- రాజకీయ వ్యూహకర్త రహస్య నివేదిక కలకలం

హైదరాబాద్, డిసెంబర్ 6 (నమస్తే తెలంగాణ): పార్టీ ఫిరాయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి, ఏడాది పాలనకు రెఫరెండంగా వెళ్లాలంటూ ముఖ్యనేత చేసిన ప్రతిపాదనను సదరు శాసనసభ్యులు ఆదిలోనే తిరస్కరించినట్టు అత్యంత విశ్వసనీయంగా తెలిసింది. ఇప్పుడు రాజీనామా చేస్తే మళ్లీ గెలిచే పరిస్థితులు క్షేత్రస్థాయిలో లేవని, నమ్మి వచ్చినందుకు గొంతుకోసే ప్రయత్నం చేయవద్దని వారు కరాఖండిగా చెప్పినట్టు సమాచారం. ఇటీవల ఏడాది పాలన ఉత్సవాలపై మంత్రులు, అధికారులతో చర్చించిన అనంతరం, ముగ్గురు పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలతో ముఖ్యనేత మాట్లాడినట్టు ఆలస్యంగా తెలిసింది. వీరిలో కేసీఆర్ వద్ద కీలకంగా పనిచేసిన ఇద్దరు ఎమ్మెల్యేలు, తొలిసారి గెలిచిన మరో ఎమ్మెల్యే ఉన్నట్టు తెలిసింది. ఏ పని పెట్టుకున్నా ముందుకు సాగకుండా ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని, లా అండ్ ఆర్డర్‌ను అతి సులువుగా తమ చేతుల్లోంచి లాక్కొని ఊహించనంత › 5వ పేజీలో



## అంబేద్కర్ వర్సిటీ వీసీగా ఘంటా చక్రపాణి

బాలకిష్టారెడ్డికి జేఎన్టీయూ ఇన్‌చార్జి వీసీగా బాధ్యతలు › 7

## గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు కుదరదు



- సుప్రీంకోర్టు స్పష్టీకరణ
- మెయిన్ పరీక్షల నిర్వహణకు గ్రీన్‌సిగ్నల్

› 11

## వెలమల్లారా.. మిమ్మల్ని చంపి తీరుతా!



- పక్కాగా పనిపడతాం.. నేనే భౌతికదాడులకు దిగుతా..
- పరుష పదజాలంతో దూషించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే శంకర్
- సోషల్‌మీడియాలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీడియో వైరల్
- తీవ్రంగా ఖండించిన ఆలిండియా వెలమ అసోసియేషన్
- దోమలగూడ పీఎస్‌లో ఎమ్మెల్యే శంకర్‌పై ఐవా ఫిర్యాదు
- శాసనసభ్యుడిని అనర్హుడిగా ప్రకటించాలని డిమాండ్ › 10
- సీఎం రేవంత్, కాంగ్రెస్ బాధ్యత వహించాలని హెచ్చరిక

# అడుగుపెడితే అరెస్టే

### బీఆర్ఎస్ ఆందోళనలు సిగ్గుచేటు.. ఐఏఎస్ వర్షిణి వివాదాస్పద వ్యాఖ్యలు

- గురుకులాల్లోకి వస్తే క్రిమినల్ కేసులు పెడతాం
- బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చినా ఉండేది మేమే
- ఏమైనా సమస్యలుంటే వచ్చి మాకు చెప్తే చాలు
- బీఆర్ఎస్‌పై సొసైటీ కార్యదర్శి వర్షిణి చిటపట
- 'నమస్తే తెలంగాణ'ను పట్టించుకోబోనని వ్యాఖ్య
- ఫుడ్‌పాయిజన్ నివారణకు కొత్త మార్గదర్శకాలు
- 5వ తరగతి ప్రవేశాలకు 18న నోటిఫికేషన్



హైదరాబాద్, డిసెంబర్6 (నమస్తే తెలంగాణ): గురుకులాల్లో జరుగుతున్న వరుస సంఘటనలకు వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ మీద, వాటిని వెలుగులోకి తెస్తున్న 'నమస్తే తెలంగాణ' పత్రిక మీద సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి అలుగు వర్షిణి చిటపటలాడారు. బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆందోళనలు సిగ్గుచేటని, విద్యార్థులతో రాజకీయాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎక్కడో ఒక సంఘటన › 10వ పేజీలో